తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
10 మే 2026
పేజీలు 8
Follow :

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు
# సమర్థవంతంగా కొనుగోలు జరపాలి

- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి, మే 09(జనంసాక్షి) :** యాసంగి( రబీ )2025-26 సీజన్ లో ములుగు జిల్లాలో ప్రారంభించిన 149 వరి ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పిఏసిఎస్, ఐకేపీ, జీసీసీ, ఎఫ్పీఓ నిర్వాహకులు సమర్ధవంతంగా కొనుగోలు జరపాలని బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. శనివారం రబీ 2025-26 ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పొంచి ఉన్న అకాల వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల ఆవశ్యకతను పునరుద్ఘాటిస్తూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ తరగతుల లో వివరించిన విధంగా అకాల వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకోవడానికి సరైన పద్ధతిలో టార్పాలిన్స్ కప్పడంలో నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ధాన్య సేకరణ ప్రక్రియ నిర్వహించుట జరుపాలని, ధాన్యాన్ని తూర్పారాబట్టి ప్యాడి క్లీనర్ ఉపయోగించి ఎఫ్ఏక్యూ ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి టోకెన్ పొందిన తర్వాతనే కాంటాలు నిర్వహించాలని, లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపాలని ఈ విషయంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, ఏ విధమైన అలసత్వం వహించినా సంబంధిత సెంటర్ నిర్వాహకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని సూచించారు. ధాన్య సేకరణలో సమస్యలు ఎదురవుతే పరిష్కారంకై ములుగు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో కంట్రోల్ రూం (9347416178) ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, జిల్లా మేనేజర్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఎస్ కృష్ణవేణి, డీఆర్డీఏ పిడి చంద్రశేఖర్, డిప్యుటి తాహసిల్దార్ సివిల్ సప్లైస్ విజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం

- రూ. 2 లక్షల 50 వేల నష్టం

వార్త మెయిన్ 7లో




## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- స్వీయ జనగణన, విద్యా వారోత్సవాలపై ప్రత్యేక దృష్టి

**హన్మకొండ ప్రతినిధి మే 9 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన, విద్యా వారోత్సవాల నిర్వహణపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వీయ గణనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, జిల్లాలో జనగణన స్వీయ నమోదు ప్రక్రియను సోమవారం సాయంత్రం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, డిసిఓ సంజీవ రెడ్డి, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, విద్యాశాఖ, మునిసిపల్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# వారంలోపు ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య
- ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

స్టేషన్ ఘన్పూర్, మే 09 (జనంసాక్షి) : వారం రోజుల లోపు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం మొత్తం కొనుగోలు చేయకపోతే ప్రభుత్వా న్ని నిలదీస్తామని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ము ఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.

వార్త మెయిన్ 7లో

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, మే 08(జనంసాక్షి) : బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని, బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వివిధ రకాల గోడ పత్రికలు, కరపత్రాలు సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత అధ్యక్షతన జరుగగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మంత్రి సీతక్క ఈ గోడ పత్రికలను ఆవిష్కరించారు.

వార్త మెయిన్ 7లో

# కొత్త అధ్యక్షుడు కోసం వేట

- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్ష పదవి కోసం దరఖాస్తుల స్వీకరణ




**హనుమకొండ ప్రతినిధి మే 9 (జనం సాక్షి) :** శనివారం టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకటరామి రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్ష పదవి కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ నూతన అధ్యక్ష పదవి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొన్నారుఈ సందర్భంగా సోదా రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరిని నియమించిన అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనిపేదల ఎదుగుదలే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మక్కల కొనుగోలు , దిగుమతులు, వెంటనే చేపట్టాలి

## మరపల్లి మలేలష్



**చిట్యాల, మే 09(జనం సాక్షి ):** వేసవిలో రైతులు పండించిన మొక్కజొన్నలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, దిగుమతి చేసుకోవాలని,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంజనేయ కాటన్ మిల్లులో మక్కలు దిగుమతి కాక వాహనాల యజమానులు, రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక ట్రాక్టర్ లోడ్ అన్లోడ్ చేస్తే ఒక బస్తాకు రూ 30 తీసుకుంటున్నారని తరుగు హమాలి ఖర్చు పేరుతో సంబంధిత కొనుగోలుదారు డబ్బులుదోచుకుంటున్నారన్నారు. టాక్టర్స్ లారీలు వచ్చి వారం రోజులు అవుతున్న అన్ లోడ్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎర్ర టెండలో రాత్రనకా పగలనకా ఉంటు రైతులు, డ్రైవర్లు పడిగాపులు కాస్తూ ఉపవాసం ఉంటున్న వారికి తిండి దొరకక నానా ఇబ్బందులు పడుతున్న రన్నారు. కనీసం మంచినీళ్ల సౌకర్యం లేదన్నారు . ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే , నిర్లక్ష్యం అధికారులపై చర్యలు తీసుకొని , మక్క రైతులను ఆదుకోవాలని మల్లేష్ డిమాండ్ చేశారు .

# నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు



**బెల్లంపల్లి, మే 9, (జనంసాక్షి )** బెల్లంపల్లి పట్టణం ఇంక్లైన్ బస్తికి చెందిన రాచకట్ల శ్రీనివాస్ (46) శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా స్థానిక కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి వారి కుటుంబ సభ్యులకు నేత్ర దానం గురించి వివరించడంతో పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ శనివారం ఉదయం నేత్రదానంలో భాగంగా కార్నియా స్వీకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రాచకట్ల శ్రీనివాస్ మృతి బాధాకరమని కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉన్న భార్య రాచకట్ల మానస, కుమారుడు ఋషి కుమార్, కుమార్తె అక్షయ, తల్లి రాచకట్ల దేవి, సోదరులు రాచకట్ల సంతోష్, శ్రీనివాస్ నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జనహిత సేవా సమితి ద్వారా 15 వ నేత్రధాన కార్యక్రమమని, ప్రజలందరు మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ నేత్ర దాన సర్టిఫికెట్ ని అందజేశారు. ఈకార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ నేత్రదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వద్ద వడ్ల దిగుమతిని వేగవంతం చేయాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్



**బచ్చన్నపేట మే 9 ( జనం సాక్షి) :** రైతుల పండించిన వరి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో పోసి రోజుల తరబడి అవుతున్న రైస్ మిల్లుల వద్ద రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ధాన్యాన్ని దిగుమతి చేసుకునే ముందు గ్రేడింగ్ చెప్పకుండా దిగుమతి అనంతరం బి గ్రేడ్ పేరుతో ధాన్యాన్ని తీసుకోవడం రైతులను అప్పనంగా దోసుకుంటున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ సుంచు విజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మిల్లుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయంపై ఆయన రైస్ మిల్లు యజమానులను రైతులను ధాన్యం కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో రైతుల ధాన్యం 20% మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని 80 శాతం దాన్యం ఇంకా రైతుల వద్ద ఉందని ప్రభుత్వ కొనుగోలు వేగవంతం లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లు యజమానులు సిండికేట్ గా మారి ఇష్టానుసారంగా తరువు పేరుతో 2-3కిలోల కట్ చేస్తున్నారని రైతులు బృందం దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఎఫ్ ఏ క్యూబ్ నాన్స్ ప్రకారం ధాన్యం రావడం లేదని సాకుల పేరుతో నాణ్యమైన ఏ గ్రేట్ ధాన్యాన్ని కూడా బి గ్రేడ్ గానే రైస్ మిల్లు యజమానులు ధాన్యాన్ని తీసుకుంటున్నారని ఇట్టి విషయంలో సివిల్ సప్లై అధికారులు కూడా మిల్లర్లతో చేతులు కలిపి సెటిల్మెంట్ల పేరుతో రైతుల ధాన్యాన్ని దోసుకుంటున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పాత రబి టార్గెట్ అన్ని జిల్లాల్లో ప్రారంభమైన జనగామ జిల్లాలో మాత్రం నేటికీ బియ్యం కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైస్ మిల్లులలో స్థలం లేక ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం లేదని రైస్ మిల్లు యజమానులు బృందం దృష్టికితీసుకువచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ రబి టార్గెట్ ప్రారంభించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చి 20 రోజులు అవుతున్న ప్రారంభించకుండా కాలయాపన చేయడం వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారన్నారు. జిల్లా కలెక్టర్ ఏకచిత్రాధిపత్యంగా వ్యవహరించడం మూలంగా రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైస్ మిల్లులలో హమాలీలు కొరత కొంత ఉండడం వలన దిగుమతికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఐకెపి కేంద్రాల వద్దా మౌలిక వసతులు కల్పించాలని ఐకెపి కేంద్రాల నిర్వహకులు ఏ గ్రేట్ కామన్ ధాన్యం కలిపి రావడంతో రైతులు నష్టపోతున్నారని ఏ గ్రేడ్ ధాన్యం వేరుగా లోడింగ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల నిర్వహకులు రాంగ్ ఎంట్రీల వలన కాలయాపన ఏర్పడుతుందని సంబంధిత అధికారులు ఐకెపి కేంద్రాల వద్ద పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని వెంటనే ఐకెపి కేంద్రాల వద్ద పర్యవేక్షణలో వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసిన తర్వాతనే ప్రైవేటు ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని రైస్ మిల్లు యజమానులను కోరారు. ఇప్పటికైనా రైస్ మిల్లుల వద్ద వందల సంఖ్యలో లారీల లో ఉన్న దాన్యం బస్తాల దిగుమతిని వేగవంతం చేయాలని. అలాగే ప్రభుత్వ గోదాములలో వరి ధాన్యాన్ని నిలువలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఇట్టి సమస్యల పరిష్కారం కోసం మే 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలో ఉన్న రైతాంగం హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అన్న బోయిన రాజు.బాల నరసయ్య, మురళి, కనకయ్య,,నాగులు ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# సమర్ధమైన నీటి పంపిణీ ఉంటేనే రైతులకు ఊరట



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమర్ధమైన నీటి పంపిణీ ఉంటేనే రైతులకు ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలలో భాగంగా నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధికి నీటి వినియోగం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకుంటూ రైతులు పంటల సాగును శాస్త్రీయ పద్ధతుల్లో కొనసాగించాలని సూచించారు. నీటి విలువను గుర్తించి ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి, కాలువల సంరక్షణ, నీటి పంపిణీ సమర్ధవంతంగా జరిగితే రైతులకు మరింత లాభం చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షులు, రైతులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.- మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. .మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కూసు మమత మహేందర్ దంపతులు, చిట్యాల మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన సట్ల కవిత కుమార్ లు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోగా, గృహ ప్రవేశ కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక భద్రత గౌరవప్రదమైన జీవన విధానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. మహిళ సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది...!

## ట్రాన్స్ కో జర దేఖో



**చెన్నారావుపేట, మే 9 ( జనం సాక్షి):** విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదనే ఆరోపణలు బహటంగా వినిపిస్తున్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ లో కాసుల వీరాచారి ఇంటి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం ఒకవైపు వంగిపోయి ఇంటి మీద పడిపోయే విధంగా ప్రమాదకరంగా మారింది. ఈ స్తంభం పైన 11 కెవి, క్రింది భాగాన డొమెస్టిక్ లైను విద్యుత్ సరఫరా అవుతుంది. పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు ఈ విషయంపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఇంటి యజమాని కాసుల వీరాచారి, స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# సూర్యాపేట జిల్లాకు బీఎన్ పేరు పెట్టాలి



బెల్లంపల్లి, మే 9, (జనంసాక్షి)తెలంగాణ క్యాస్ట్రోగా పేరుగాంచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ఎంసిపిఐయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బిఎన్ రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంసిపిఐ యూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు బీఎన్ పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బిఎన్ విగ్రహం ఏర్పాటు చేయాలని, తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను అధ్యయన చేయుటకు హైదరాబాదులో అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయాలని, బిఎన్ జీవిత చరిత్రను పాఠ్యాం శాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్ బియన్ రెడ్డి తన 14 వ ఏట నుంచే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలు, నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితుడై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు అగ్రగణ్యులలో ఒకరిగా యావత్ తెలంగాణ సమాజానికి క్యూబా క్యాస్ట్రోగా మారినాడని అన్నారు. దొరలు, భూస్వాములు సాగిస్తున్న వెట్టిచాకిరికి, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యం చేసి సాయుధులుగా మలచడంలో, తుపాకీ కాల్చడంలో శిక్షణ ఇప్పించి, దొరలను గడగడలాడించి, ఊదర బాంబుల ద్వారా దొరల పీచాలను అణిచి వేసి, ఎక్కడ అరాచకం ఉంటే అక్కడ ప్రత్యక్షమై వెట్టి మనుషులు, మట్టి మనుషులను పోరాట యోధుడు బియన్ రెడ్డి అన్నారు. పది లక్షల ఎకరాల భూ పంపిణీలో, మూడు వేల గ్రామ రాజ్యాల నిర్మాణం లో అగ్రశ్రేణి పాత్ర బియన్ రెడ్డిది అన్నారు. బియన్ రెడ్డి 2 సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు ఎంపీగా గెలుపొంది చట్ట సభల్లో పీడిత ప్రజా పక్షాన జరిపిన పోరాటం, పార్లమెంటు వెలుపల నిర్మించిన అనేక ప్రజా ఉద్యమాలకు నేతృత్వం వహించిన తీరు నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, అఖిలభారత మహిళా సమాఖ్య కార్యదర్శి కాంపల్లి రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 09(జనంసాక్షి ):కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ సెల్ పదవుల నియామకానికి సంబంధించి శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ కార్యాలయంలో ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు సమత సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పూల బొకే అందించి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నేతల సమక్షంలో ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించి గాంధీ భవన్‌కు పంపే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తోందని, ఎస్సీ వర్గాలకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేసే వారు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,గ్రంధాలయ చైర్మన్ కామ్రే అనిల్ కుమార్,ఆసిఫాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా బాయ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు పస్తం పోశం, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కట్కూర్ భీమ్ రావ్, ప్రధాన కార్యదర్శి లు చిన్న మల్లేష్,దుర్గం సోమయ్య,అధికార ప్రతినిధి దుర్గం రవీందర్,కౌన్సిలర్ లు రాపర్తి కార్తీక్,నిఖిల్, హనుమండ్ల సాయి, రాజేందర్,కొండ సాయి, మాజీ మండల్ అధ్యక్షులు చరణ్,మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి,టౌన్ ప్రెసిడెంట్ రఫీక్, వార్డు మెంబర్ జావీద్, కాంగ్రెస్ నాయకులు చునర్కర్ వసంత్ రావ్,దొంగ్రే ప్రవీణ్,దీపక్, బండి సాయి,ఇల్లూరి రాము సుజాయిత్ ఖాన్,పస్తాం పోశం, లింగంపల్లి ప్రభాకర్, ఎండీ రహీం, దుర్గం రాజేష్, చాపిడి సురేష్, కనక నాగోరావ్,పస్తాం రాజు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి తోనే మున్సిపాలిటీ అభివృద్ధి

## పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్



రామకృష్ణాపూర్, మే 09 (జనంసాక్షి): క్యాతనపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రాష్ట్రమంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేసిన చోట నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కొత్తగా పనులు ప్రారంభించినట్లుగా కొబ్బరికాయలు కొట్టడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు . స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితోనే మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభానికి నోచుకోని పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వివేక్ వెంకటస్వామి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రారంభించారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఘనత మంత్రికే దక్కిందన్నారు. 22 వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పాలకవర్గం ఏర్పాటు అయిన నాటి నుండి ఎటువంటి నిధులు మంజూరు కాలేదని, బిఆర్ఎస్, సిపిఐ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, బీమా మల్లేష్, పుల్లూరి తిరుమల, దాముక శిరీష, డిసిసి సెక్రటరీ మహంకాళి శ్రీనివాస్, నాయకులు పల్లె రాజు గోపు రాజం , నక్క శ్రీనివాస్, రామస్వామి, శ్రీనివాస్, రాజేష్, సతీష్ రమేష్ పాల్గొన్నారు.

# జొన్న రైతులు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నెరడిగొండ మే9(జనంసాక్షి):ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని,జొన్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి జొన్న గింజను కొనుగోలు చేస్తామని,కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. గతంలో శనగ,సోయాబీన్ కొనుగోళ్ల సమయంలో వచ్చిన అపోహలకు తావులేదని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ రూపొందించిన గ్రామవారీ షెడ్యూల్ ప్రకారమే రైతులు తమ జొన్నలనుమార్కెట్‌కు తీసుకు రావాల నిసూచిం చారు.దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గడంతో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్,రైతులు మార్కెట్‌కు వచ్చే ముందు తమ షెడ్యూల్‌ను తప్పనిసరిగా పరిశీలించాలనిసూచించారు.

# పాడి రైతులకు అవగాహన.. పశువులకు చికిత్స

## పశుసంవర్ధక శాఖ ప్రత్యేక కార్యక్రమం



దిలావర్పూర్, మే 08 (జనం సాక్షి): "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంజర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం "సమగ్ర పశుసంవర్ధక చికిత్స, అవగాహన శిబిరం" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ శేరు చందు ముఖ్య అతిథిగా పాల్గొని పశువులకు అవసరమైన మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో పశుసంపద వెలకట్టలేనిదని, పశుగ్రాసం, ఇన్సూరెన్స్‌పై రైతులకు సబ్సిడీలు పెంచి పాడి పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. అనంతరం మండల పశువైద్య అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, వానాకాలం పంటలకు ముందు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా పశువులకు వడదెబ్బ తగలకుండా చల్లని గాలి, స్వచ్ఛమైన నీరు అందించాలని సూచించారు. గర్భకోశ వ్యాధుల చికిత్సతో పాటు వేసవి యాజమాన్య పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించినారు. అలాగే పాడి పశువులకు గర్భనిర్ధారణ కార్యక్రమం చేపట్టినారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మంజుల, ప్రభాకర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యం

## బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి. రావుల రాంనాథ్



నిర్మల్ బ్యూరో, మే09,(జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తున్న సందర్భంగా నిర్మల్ జిల్లా నుండి బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రధాని మోదీ సమరశంఖం పూరిస్తారని, తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు మోదీ వస్తున్నాడుబిభరోసా ఇస్తున్నాడు అనే నినాదంతో చేపడుతున్న ఈ భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ, పట్టణ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**చెన్నారావుపేట, మే 9 ( జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుమింగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ రైతులు యూరియాని సిఫార్సుకు మించి వాడకూడదని, రసాయనిక ఎరువులు వివక్షరహితంగా వాడకుండా భూమిని సంరక్షించాలన్నారు.పచ్చిరొట్ట పైర్లు వేసుకోవాలని, రసాయన పురుగులు, తెగుళ్ల మందులను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి మాట్లాడుతూ వరిలో అందుబాటులో ఉన్న మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న వరి వంగడాల గురించి, సాగునీటిని ఆదా చేయాలని, పంట మార్పిడి గురించి వివరించారు. అగ్రికల్చర్ బీఎస్సీ స్టూడెంట్స్ శివాని, శ్రావణి సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు.మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గోపాల్ రెడ్డి వ్యవసాయ శాఖలో వివిధ పథకాలు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైదం రాకేష్, ఏఈఓ శశి కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి



**నర్సంపేట మే 9 ( జనం సాక్షి)** భూమి బుక్తి విముక్తికై నైజాం రజాకారుల వ్యతిరేకంగా పోరాడిన వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్. డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని కోరారు. శనివారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి 18వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్. అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్. మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల ఆకృత్యాల క్రింద పీడించబడుతున్న తెలంగాణ ప్రజలకు అండగా నిలబడి చైతన్యాన్ని నింపి ఆంధ్ర మహాసభ పేరుతో ఎర్ర జెండా చేత పట్టి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్దికాయల ఓంకార్ మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి రావి నారాయణరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు నల్ల నరసింహులు లాంటి వీరుల చరిత్రను ముందు తరాలకు అందించే విధంగా పాఠ్యపుస్తకలలో పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి సంపాదనే ధ్యేయంగా ప్రజా సమస్యలను విస్మరించిన పాలక పార్టీలకు నాయకులకు కనువిప్పు కలిగించే విధంగా ఆదర్శ త్యాగధనుల చరిత్ర తెలుసుకోవడం ఎంతో అవసరం అన్నారు. దోపిడీ పీడనలకు విముక్తి కలిగించాలంటే ఎంతో విలువలతో కూడిన ఎర్ర జెండా పట్టిన కార్యకర్తలకు సాధ్యమవుతుందని ఇది చరిత్ర చెప్పిన సాధ్యమని ఆ దిశలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యకర్తలు ఆటంకాలను అధిగమించి పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి. గుర్తుగా సూర్యాపేట జిల్లాను బిఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంకుబండు పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న. రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు వంగల రాగసుధ. జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల కోసం ఏఐ అనుసంధానంతో వాట్సాప్ చాట్‌బాట్ సేవలు ప్రారంభం

### ఎస్ఈ బి భిక్షపతి వెల్లడి

**ములుగు ప్రతినిధి,మే 09(జనంసాక్షి)** తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎన్పీడిసిఎల్ ), 18 జిల్లాల్లో 70.39 లక్షల వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందిస్తున్నామని, ఈ దిశగా మే 8, 2026 నుండి కృత్రిమ మేధ ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) ప్రారంభించామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి బిక్షపతి తెలిపారు. ఇందులో వినియోగదారులు తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషలలోనూ మెసేజ్ చేసిన ఏఐ ఉపయోగించి ఆ ప్రశ్నను అర్థం చేసుకొని అందుకు తగట్టుగా విశ్లేషించుకుని సమాచారాన్ని అందిస్తుందని వివరించారు. తమ స్వంత మాటల్లో వినియోగదారులు తెలుగులో, ఇంగ్లీష్ లో టైప్ చేయవచ్చని తెలిపారు. వినియోగదారులు వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా ఈ క్రింది సేవలు పొందవచ్చు : 1. బిల్లు విచారణ : ప్రస్తుత బిల్లు మొత్తం మరియు చెల్లింపు తేదీ 2. చెల్లింపు స్థితి : వినియోగదారులు చెల్లించిన రికార్డు తెలుసుకోవచ్చు 3. ఫిర్యాదు నమోదు : తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషలలోనూ వివరాలు తీసుకుంటుంది. వినియోగదారునికి ఫిర్యాదు టికెట్ ఇస్తుంది. 4. ఫిర్యాదు టికెట్ : టికెట్ నంబర్ ద్వారా మరల ఏ ఫిర్యాదు స్థితినైనా తెలుసుకోవచ్చు. 5. అంతరాయ సమాచారం : వినియోగదారు సేవా ప్రాంతంలో ప్రస్తుత అంతరాయ స్థితిగతులను తెలుసుకోవచ్చు 6. టిజిఎన్పీడీసీఎల్ హెల్ప్ లైన్ : చాట్‌బాట్‌కు సమాధానం చెప్పలేని, పరిష్కరించలేని సమస్య వచ్చినప్పుడు వినియోగదారునిని ఏజెంట్‌కు తరలించి పరిష్కరించబడతాయి. ఈ వాట్సాప్ చాట్‌బాట్ సేవలు వినియోగదారులకు 24ఐ7 అందుబాటులో సేవలు కొనసాగుతాయని,



రైతులకు అర్థమయ్యే విధంగా తెలుగు భాషా లో అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు . విద్యుత్ బిల్లుల పూర్తి సమాచారం, బిల్లుల విచారణలు, చెల్లింపుల స్థితి సెకన్లలో పరిష్కరించబడతాయన్నారు. కాల్ వేటింగ్ టైమ్ ఉండదని, ఏజెంట్ క్యూ కూడా లేదని, మెను నావిగేషన్ ఉంటదన్నారు.తమ మొబైల్‌లో 8712481489 ద్వారా వాట్సాప్‌లోకి వెళ్లి కావలసిన సేవలను సులభంగా పొందవచ్చన్నారు. ఈ సేవలను నేరుగా యాక్సెస్ చేయడానికి https://wa.me/918712481489 లింక్ పై క్లిక్ చేయవచ్చన్నారు.వినియోగదారులు తమ మొబైల్ ద్వారా ఇంట్లోనే కూర్చుని ఈ వాట్సాప్ చాట్‌బాట్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఈ కోరారు. టీజీఎన్పీడీసీఎల్ ఎప్పటికప్పుడు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాట్సాప్ చాట్‌బాట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి అండగా వాస్విక్ ఫౌండేషన్



**బచ్చన్నపేట మే 9 , ( జనం సాక్షి):** పేదింటి ఆడపడుచుల వివాహంలో అండగా వాస్విక్ ఫౌండేషన్ ఎప్పుడూ ఉంటుందని ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పిడుగు మల్లమ్మ - రాజపతి దంపతుల కుమార్తె చిరంజీవి హారిక (మమత) వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచనల మేరకు నేను స్వయంగా పాల్గొని వధువు కుటుంబ సభ్యులకు మంగళసూత్రాలను అందజేయడం జరిగింది అన్నారు. వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ ఫౌండేషన్ ప్రధాన ఆశయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు ఫౌండేషన్ సభ్యులు సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి, ఉప సర్పంచ్ పిడుగు మహేష్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, సభ్యులు నూకల నర్సింహారెడ్డి, నూకల రమేష్ రెడ్డి, శివరాత్రి బాల్ రాజు, శివరాత్రి శ్రీకాంత్, పిడుగు సిద్ధులు, కొన్నె యాదగిరి, పిడుగు నాగరాజు, బొడ్డు ఉపేందర్ గ్రామస్తులు ఉన్నారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులను వధువు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిల్లుల వద్ద వడ్ల దిగుమతిని వేగవంతం చేయాలి

**స్టేషన్ ఘన్పూర్, మే 09 ( జనం సాక్షి ) :**రైస్ మిల్లుల వద్ద వడ్ల దిగుమతిని వేగవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ సిపిఎంపార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, చిల్పూరు మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. రెండు మండలాలో రైస్ మిల్లును సిపిఎం మండల బృందం సందర్శించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద దిగుమతిని వేగ వంతం చేయాలని రైస్ మిల్లు యజమాన్యాన్ని కోరారు.లారీల కొరత బాగాఉందని ఐకెపి సెంటర్ల లో సరిగా లారీలు రావడం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇప్పుడు వచ్చే వాటికంటే అదన పు లారీలను కేటాయించి ధాన్యం కొనుగోలను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వ గోదాములలో వడ్లనిలువలు చేయాలన్నారు. రబి టార్గెట్ ప్రారంభించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చి 20రో జులు అవుతున్న ప్రారంభిం చకుండా కాలయాపన చేయడం వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారన్నారు. ఐకెపి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించా లని కోరారు. ఐకెపి,వడ్ల తరలింపు సమస్యలపై ఈనెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్ర ఉప్పలయ్య, తోడెంగల ఐలయ్య, గట్ల మల్లారెడ్డి, పోలాసు పర మేష్, లింగనబోయిన అపారదాపు రాజు, కర్రె నాగరాజు రైస్ మిల్ యజమాన్యం, హమాలీలు పాల్గొన్నారు.



## రైతుల మక్కలను, వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి



**చెన్నారావుపేట, మే 9 ( జనం సాక్షి):** రైతుల మక్కలను, వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ మండల నాయకులతో కలిసి చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ గోదామును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కొనుగోలు కేంద్రాలలో అమ్మకానికి తీసుకువచ్చిన మక్కలు, వరి ధాన్యం తడిసిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే మక్కలు, వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఖాళీగా ఉన్న గోదాములలో నిలువ చేసుకోవాలన్నారు. ముందు చూపులేని స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారుల పట్టింపు లేని తనంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడైనా నేడైనా రైతులకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీయేనని గుర్తు చేశారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గోనే సంచుల కొరత లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ధర్నా, రాస్తారోకో, ఆందోళన కార్యక్రమాలు రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీ చైర్మన్లు చింతకింది వంశీ, మురహరి రవి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, గుర్రం రవి, కడుదూరి సంపత్ రెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, సొసైటీ సీఈవో చిట్టె రవి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి పాటించండి -నేల ఆరోగ్యాన్ని కాపాడండి

**పర్వతగిరి,మే 9,(జనంసాక్షి)**శనివారం రోజున చింత నెక్కొండ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది ఇందులో రైతులకు గ్రామ పంచాయితీ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పోటాష్ వాడుకోవాలని సూచించారు తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల,నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు .అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అంటే ఎరువులు,గడ్డి మందులు, పురుగుమందులు,తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు మరియు వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయప డుతుంది అదేవిధంగా నేలసారం వృద్ధి అవుతుంది అని వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు,బబ్బెర్లు,మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ,నేల మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొం దడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్,కిషన్ నాయక్ శాస్త్రవేత్తలు డాక్టర్. సి. హెచ్. రాములు. వ్యవసాయ అదికారి ప్రశాంత్, ఏఈవో రాకేష్ వ్యవసా య విద్యార్థులు అరవింద్ మరియు కావేరి మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ విధమైన టువంటి కార్య క్రమాలను ముందు ముందు కూడా జరపాలని అదేవిధంగా ఇట్లాంటి కార్యక్రమాన్ని సీజన్ స్టార్ట్ అయినంక అంటే జూన్ మాసంలో రైతులకు అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించినవిగా ఇట్లాంటి కార్యక్రమాలను మునుముందు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం గురించి కూడా రైతులు ఆసక్తిగా వారి వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే జీఎస్సార్



**శాయంపేట , మే 9 ( జనం సాక్షి)**శాయంపేట మండలం లోని నేరేడుపల్లి,ప్రగతి సింగారం,కాట్రపల్లి,వసంత పూర్ గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజే యాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు,కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో పని చంద్ర, ఏవో ప్రియదర్శిని ఎస్సై పరమేశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మారేపల్లి రవీందర్, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదామును సందర్శించిన మార్క్ ఫెడ్ డిఎం చంద్రశేఖర్



**చెన్నారావుపేట, మే 9 ( జనం సాక్షి):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడి గాపులు కాశారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు.చెన్నారావుపేట మండల కేంద్రంలోని గోదామును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మార్క్ ఫెడ్ డిఎం చంద్ర శేఖర్, గోదాం ఇఛార్జ్ సుమన్ రావులు సందర్శించారు.ఈ సందర్భంగా వారు గోదాములో నిల్వల సామర్థ్యాన్ని పరిశీలించారు. మక్కల నిల్వకు స్థానిక అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ మాట్లాడుతూ గ్రామాలలోని రైతులు ఆందోళనకు గురి కావొద్దని తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ప్రతి పక్ష పార్టీ నాయకులు గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను ఎన్ని ఇబ్బందులకు గురి చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.బిఆర్ఎస్ హయాంలో రైతులు రోజుల తరబడి కల్లాల వద్ద పడిగాపులు కాశారని విమర్శించారు. రైతులను కేవలం రాజకీయ లబ్ది కొరకు ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు.రైతుల పట్ల చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వనికే ఉందని పేర్కొన్నారు.రేపటి నుండి కొనుగోలు కేంద్రాలలో ఉన్న మక్కల నిల్వలను ప్రభుత్వం దిగుమతి చేసుకుంటుందని రైతులు ఆందోళనకు గురికావద్దని ఆయన స్పష్టం చేసారు. అకాల వర్షాలు రవాణా సమస్యలు మిల్లర్ల సమన్వయం వంటి ఇబ్బందులను అధిగమిస్తూ రైతుకు నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి, సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ బండి హరీష్, మండల నాయకులు మహేందర్ రెడ్డి, బాలు నాయక్, విజయ రామరాజు, జోరు వీరయ్య గౌడ్, రైతులు, పాల్గొన్నారు.

# హనుమాన్ గుడి కోసం భూమి పూజ గ్రామ సర్పంచ్ గోస్కుల సత్యం



**మహా ముత్తారం మే 9 (జనం సాక్షి)** హనుమాన్ గుడి కోసం భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోస్కుల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మండలంలోని గండి కామారం గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి లో సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు భక్తులు కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోసుకుల సత్యం మాట్లా డుతూ హనుమాన్ గుడి నిర్మించుకోవాలని ఉద్దేశంతో గ్రామ ప్రజల కోరిక పట్ల అందరి సహా య సహకారాలతో నిర్మించుకుందామని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా ఈ గుడి నిర్మించుకుందామని అందరి సహాయ సహకారాలు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## డీఐఈఓ శ్రీధర్ సుమన్



**వరంగల్ ఈస్ట్, మే 09 (జనం సాక్షి)** మేనెల 11 నుండి 17 వ తేదీల్లో నిర్వహించబోయే విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ఆదేశించారు. శనివారం నాడు ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ప్రిన్సిపాళ్లకు ప్రత్యేక గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి త్వరలో నిర్వహించబోయే విద్యా వారోత్సవాల్లో మొదటి రోజునుండి ఏడవ రోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలో సవివరంగా తెలిపారు మొదటి రోజు అడ్మీషన్ల ప్రచార సామాగ్రి ప్రదర్శన, రెండవ రోజు రెమీడియల్ తరగతుల ముగింపు, మూడవ రోజు అడ్మీషన్లకు కమ్యూనిటీ అవగాహన, నాలుగవ రోజు పేరెంట్స్ మీటింగ్, ఐదవ రోజు లైబ్రరీ అవగాహన, ఆరవ రోజు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్,ఆధునిక పోకడల అవగాహన, చివరి రోజు విద్యా విజయోత్సవంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో 11 ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



**నడి కూడ మే 9 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి చెందుతున్నదని రెండు సంవత్సరాల నర కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో చేసింది ఏమీ లేదు అని గుటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కింది అని బిజెపి పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు. శనివారం నడికుడ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఆదివారం భారత ప్రధాని గెలిచిన మూడోసారి తొలిసారిగా తెలంగాణలో అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాదులో జరిగే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు నడికుడ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు అని తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చెందుతున్నదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు అని బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నీచపు రాజకీయాలు చేసుకోవడం తప్ప దోచుకోవడం తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం ముందడుగు వేసే వారు ఎవరూ లేరు అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో డబుల్ ఇంజన్ సర్కారు రావడం ఖాయమని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ నెంబర్ గోగుల రాజిరెడ్డి , మండల ఉపాధ్యక్షులు మూల తిరుపతి రెడ్డి , మండల కార్యదర్శి అల్లం వజ్రం ,రవీందర్ యాదవ్ , మోతె మధుసూదన్ రెడ్డి, గోనెల కోటేశ్వర్, రాజేశ్వరరావు, రమేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు, మే 9 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని మానుకోట జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలోని శివాలయం విధికి చెందిన బత్తుల ఉపేంద్ర-మల్లయ్య దంపతుల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్బంగా కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ మానుకోట శాసనసభ్యులు భూక్య మురళీ నాయక్ సహకారంతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని, గూడూరు గ్రామ పంచాయతీ అన్ని విధాలుగా తీర్చిదిద్ది, ఆదర్శ గ్రామ పంచాయతీగా చూడాలన్నదే నా లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, బీరం శ్రీపాల్ రెడ్డి, రాసమల్ల యాకయ్య, ఎండీ రసూల్, పాపాని శ్రీనివాస్, తంగళ్లపల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా మచ్చాపూర్

- సర్పంచ్ జంపాల ప్రభాకర్



గోవిందరావుపేట (జనంసాక్షి) : గ్రామస్తుల భాగస్వామ్యంతో బాలవికాస సహకారంతో మచ్చాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి పరచుకుందామని సర్పంచ్ జంపాల ప్రభాకర్ అన్నారు. మండలం లోని మచ్చాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ జంపాల ప్రభాకర్ అధ్యక్షతన శనివారం మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ వెంగళ రాజు పంచాయతీ పాలక వర్గం అన్ని పార్టీల నాయకులు, గ్రామ కార్యదర్శి కుమారస్వామి అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సంస్థ ప్రతినిధులు కుర్నపెల్లి వినయ్ కుమార్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్ (జనంసాక్షి): శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో సిఐ అశోక్ కుమార్,ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రాంత రౌడీషీటర్లకు శనివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నివారణలో భాగంగా కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. రౌడీషీటర్లు భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రజల్లో భయాందోళనలు కలిగించేచర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణలో భాగంగా రౌడీషీటర్లకు యూరిన్ నార్కోటిక్ డ్రగ్ పరీక్షలు నిర్వహించగా పరీక్షల్లో అందరికీ నెగటివ్ ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన,నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని,అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు 19వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

- కో-ఆర్డినేటర్ డాక్టర్ యు.గంగాధర్...



నిర్మల్ రూరల్, మే9 (జనం సాక్షి) : జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ విద్యార్థులు ఈనెల 19వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్మల్ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ యు. గంగాధర్,ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఏ,బీ.కాం,బీ.ఎస్సీ ప్రథమ సంవత్సరం రెండవ సెమిస్టర్ ద్వితీయ సంవత్సరంనాలుగవ సెమిస్టర్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫీజును ఆన్లైన్ లేదా మీసేవ కేంద్రాల్లో చెల్లించాలన్నారు. తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ పరీక్షలు14 జూన్ నుండి 19 వరకు ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షలు 21 జూన్ నుండి 28 జూన్ వరకు మరియు ప్రథమ సంవత్సరం రెండవ సెమిస్టర్ 30 జూన్ నుండి 6 జులై వరకు పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా సకాలంలో ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఏదైనా సమాచారం కొరకు స్టడీ సెంటర్లో పనివేళల్లో సంప్రదించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ

మహాదేవపూర్, మే 8 (జనంసాక్షి) : మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ వద్ద ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టినారు. వాహనాల ధ్రువపత్రాలను డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. ధ్రువపత్రాలు లేని వాహనాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడప రాదని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై చట్టరీత్య పరమైనచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. వాహనాల తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# అపోహలు నమ్మవద్దు



బచ్చన్నపేట మే 9 ( జనం సాక్షి): జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని జనగామ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల, పట్టణ కమిటీలు గ్రామ కమిటీల కోసం పేర్లు సేకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఈ విషయంపై నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అయోమయానికి గురికావద్దని ఆయన అన్నారు. మండల టౌన్ అధ్యక్షుల నియమకాలు అధికారికంగా ప్రకటించిన తరువాత, అన్ని వర్గాలతో సంప్రదించి వివరాలు సేకరించి, పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి పూర్తి స్థాయి కమిటీ డిసిసి జిల్లా అధ్యక్షురాలు ధనవంతి ఆధ్వర్యంలో ప్రకటిస్తారని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పర్వతగిరి,మే 9,(జనంసాక్షి) : అన్నారం షరీఫ్ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నారం గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి మహేందర్ గారు గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్ మండల యూత్ అధ్యక్షులు గొడుగు వినయ్, వార్డ్ మెంబర్స్ రాపోలు అనిత రవీందర్ గాడి పెళ్లి రాజబాబు, దొంత మాల పవన్ కళ్యాణ్, నాయకులు కుమార్ రాజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపుత్రుల శౌర్యానికి ప్రతీక మహారాణా ప్రతాప్ సింగ్



నిర్మల్ బ్యూరో, మే 9 (జనంసాక్షి) : రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహా వీరుడు మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలను శనివారం నిర్మల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ స్వాతంత్ర్యం, పరాక్రమం, త్యాగానికి ప్రతీకగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మహారాణా ప్రతాప్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ తన చివరి శ్వాస వరకు ధైర్యంగా పోరాడి, శక్తివంతమైన మొఘల్ పాలకులకు లొంగకుండా వీరోచితంగా నిలిచిన మహానుభావుడని కొనియాడారు. రాజపుత్రుల శౌర్యం, పట్టుదల, ఆత్మగౌరవానికి మహారాణా ప్రతాప్ చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి భావం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. రాజస్థాన్ ప్రజలు ఆయనను ఒక మహా వీరుడిగా గౌరవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తి నరేందర్, నాందెడపు చిన్ను, గోపు గోపి తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



నర్సంపేట మే 9 ( జనం సాక్షి) : మార్కండేయ కాలనీలో శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో ఆప్తమాలజిస్ట్ మమత . ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ మమత మాట్లాడుతూ చాలావరకు వయసు పైబడిన వారు కంటికి సంబంధించిన క్యాటరాక్ట్, టెరీజియం, చూపు మందగించుట, రెటీనా వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. పేదవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ఎర్ర పల్లవి మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, సలహాదారులు జడల శ్రీనివాస్, పెండెం రాజేశ్వరితో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

## ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు



వరంగల్ ఈస్ట్, మే 09 (జనం సాక్షి) : బైకు కారు ఢీకొనగా వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. కరీమాబాద్ 108 ఈఎంటి క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం. సంఘం మండలం ఆశాలపెల్లి దగ్గర బైక్ మీద వెళుతున్న జక్కు కేసముద్రం గోరుకొండపల్లి గ్రామానికి చెందిన జక్కు రాకేష్ డిగ్రీ ఎగ్జామ్ రాసి వరంగల్ నుండి కేసముద్రం వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఆశాలపల్లి శివారులో కారు బైక్ యాక్సిడెంట్ అయింది. దీంతో రాకేష్ కు గాయాలయ్యాయి. పరిస్థితి సీరియస్ గా ఉండటం వల్ల 108 కరీమాబాద్ ఈఎంటి క్రాంతి కుమార్, పైలట్ అజీత్ పాషా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అతనికి బ్లడ్ కంట్రోల్ చేస్తూ సెలైన్లు ఎక్కిస్తూ ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

# చిల్లగండి తండాకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఆర్డబ్ల్యూఎస్ నిధులతో కొత్త పైప్లైన్ పనులకు శ్రీకారం : సర్పంచ్ బండ కృష్ణ



గూడూరు, మే 8 (జనంసాక్షి): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని చిల్లగండి తండాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించిన గ్రామ సర్పంచ్ బండ కృష్ణ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఎస్ నిధులతో కొత్త పైప్లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో దాదాపు 1000 మీటర్ల దూరం వరకు పైప్లైన్ ఏర్పాటు చేసి తండాకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని, తాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కార దిశగా పనులు కొనసాగుతున్నాయని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు నీటి సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసం అపర్ణ, వార్డు సభ్యులు గజ్జి మహేష్, గుగులోతు రోజా, వెంకన్న, నవీన్, ఉపేంద్ర, తండా పెద్దలు రాములు, వెంకటి, వినయ్, రామ్కుమార్, గ్రామ ప్రజలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణ పనులు ప్రారంభం



చెన్నారావుపేట, మే 9 (జనంసాక్షి) : ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణ పనులను భూమి పూజ చేసి పాపయ్యపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య ప్రారంభించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల రవి, ఎస్సీ కాలనీ పెద్దమనుషులు అబ్బదాసి సుధాకర్, అబ్బదాసి యాకయ్య, కన్నం మదార్, మొగ్గ వీరస్వామి, కన్నం కుమార్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.